బ్యాంకు దొంగలకు బుద్ధి చెప్పండి

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- పెంట్లవెల్లి, చిన్నంబావి, కోడేరు మండలాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కోడేరు/ పెద్దకొత్తపల్లి, నవంబర్ 16 : కొల్లాపూర్ నియోజకవర్గాన్ని 19ఏళ్ల పాటు పరిపాలించిన బ్యాంకు దొంగలకు మీ అమూల్యమైన ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నార్యానాయక్‌తండాకు చెందిన వార్డుసభ్యులు రాత్లావత్ చంద్రునాయక్, రాజు నాయక్, కృష్ణనాయక్, దేవులానాయక్‌తో పాటు మరికొందరు, చిన్నంబావి మండలం లక్ష్మీపల్లికి చెందిన 10 మంది యువకులు పెంట్లవెల్లికి చెందిన 30 మంది కాంగ్రెస్ పార్టీ నుంచి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే బీరం గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఐదుసార్లు ఓట్లు వేసి గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా మళ్లీ మీ ముందుకు ఓట్లు అడగటానికి వస్తున్నారని, అలాంటి స్వార్థ నాయకులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి బ్యాంకులను లూటీ చేశాడని ఆరోపించారు. అలాంటి దోపిడీ దారులను కబ్జాకోరులను కొల్లాపూర్‌నుంచి తరిమి కొట్టాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పని చేశానని, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మీ ముందు కనబడుతున్నాయన్నారు. మరో అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని చిన్నకొత్తపల్లి, నారాయణపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి బీరం ఆహ్వానించారు. గ్రామాల్లో ఉధృతంగా ప్రచారాలు నిర్వహించి కారు గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ రాజగౌడ్, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, నవంబర్16 : మండలంలోని జమ్మాపూర్‌లో మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులు ప్రవీణ్, ఆ పార్టీ గ్రామాధ్యక్షుడు కోమారి శ్రీనివాస్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీరం.. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో అందరిచూపు భారత రాష్ట్ర సమితి వైపే ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జ్యోతినందన్‌రెడ్డి, నాగరాజు, నిరంజన్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

బీరం గెలుపే లక్ష్యం

- కొల్లాపూర్ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ కురుమ విజయకుమార్

పెద్దకొత్తపల్లి, నవంబర్ 16 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని కొల్లాపూర్ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ కురుమ విజయకుమార్ అన్నారు. గురువారం ఆయన స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పెద్దకొత్తపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాచారం హై లెవెల్ కెనాల్ పనులు, గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను చిత్తశుద్ధితో బీరం చేపట్టారని అన్నారు. అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ పథకాల గురించి ప్రచారంలో ప్రజలకు గుర్తు చేయాలని సూచించారు. ఈనెల 19న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను కొల్లాపూర్‌లో నిర్వహిస్తున్నామని, ఈ సభను కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు నాగరాజు, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, విక్టరీ నాగరాజు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్ కుమార్

గులాబీజెండా గెలుపుతోనే సంక్షేమం

కొల్లాపూర్ మండలం సింగవట్నంలో బీరం గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

కొల్లాపూర్/వీపనగండ్ల, నవంబర్ 16 : అనతికాలంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేసినా అభివృద్ధి మన కళ్ల ముందు కనిపిస్తున్న సంక్షేమ పథకాలను చూసి మళ్లీ రెండోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించాలని మాచినేనిపల్లి సింగిల్‌విండో చైర్మన్ చింతకుంట శ్రీనువాసులు, ఉపసర్పంచ్ చించెట్టు సత్యనారాయణ ఓటర్లకు పిలుపు నిచ్చారు. గురువారం మండల పరిధిలోని ఎమ్మెల్యే బీరం స్వగ్రామం సింగవట్నంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు జింకల కిరణ్‌కుమార్,బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరడి భూపేశ్‌సాగర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కొల్లాపూర్ పట్టణంలో12వార్డులో కౌన్సిలర్ హైమావతి ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ఇంటింటా చేపట్టారు. అలాగే ఎమ్మెల్యే బీరం మాతృమూర్తి బీరం బిచ్చమ్మ, 17వార్డులో కౌన్సిలర్ కృష్ణమూర్తితో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి బీరం కారుగుర్తుకు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే చుక్కాయపల్లిలో 2,3వార్డుల్లో కౌన్సిలర్ బడా అనితారమేశ్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బండారి సూర్యప్రకాశ్, బడాగోపాల్‌యాదవ్, కుమ్మరిశేఖర్, భాస్కర్‌రావు, పస్పుల రామకృష్ణ, దేవని కుమార్‌మాదిగ. పి,వెంకటస్వామి, సాంబ, రాజశేఖర్ ప్రచారంలో పాల్గొన్నారు. నర్సింగరావుపల్లిలోని 14వ వార్డు కౌన్సిలర్ బోగ్యం చిట్టెమ్మ, బీఆర్ఎస్ నాయకులు రవీందర్ ప్రచారం చేశారు.

పుల్గర్‌చర్లలో సర్పంచ్ ఆధ్వర్యంలో..

వీపనగండ్ల మండలంలోని పుల్గర్‌చర్లలో స్థానిక సర్పంచ్ ఎద్దుల అరుణమ్మ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోటీశ్వర్‌రెడ్డి, బాబు రెడ్డి, తిరుపతయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి వడ్డెరులు..

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై.. మండల కేంద్రంలోని 30 మంది వడ్డెర కాలనీవాసులు బీఆర్ఎస్‌లో చేరారు. రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల నాయకుడు కురుణాకర్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని, కారు గుర్తుకే ఓటు వేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో వెంకటయ్య, కురుణాకర్, సంజీవ పాల్గొన్నారు.

కోడేరులో జోరుగా ప్రచారం

కోడేరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోడేరు, నవంబర్ 16 : బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కేంద్రం కోడేరులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఐదేండ్లలో కొల్లాపూర్ నియోజకవర్గం, కోడేరులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేపట్టారని చెప్పారు. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని వివరించారు. 19 ఏళ్ల పాటు ఓ నాయకునికి అవకాశం ఇస్తే కోడేరులోని ప్రధాన రోడ్డు బస్టాండ్ ప్రాంతం బురదమయంగా ఉన్నా పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యేగా బీరం గెలుపొందిన తర్వాత రోడ్డు సమస్యను పరిష్కరించారని, వీధుల్లో సీసీరోడ్లు వేయించారని గుర్తు చేశారు. ఈసారి కూడా ఎన్నికల్లో అభివృద్ధి చేసే నాయకులనే ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి వెంకటస్వామి, మానోపాడు రమేశ్, సదానంద్, ధర్మయ్య, అయ్యలయ్య, యాపచెట్టులాలు, మిద్దెరాజు, బొందయ్య, మల్లేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

పాన్‌గల్‌లో మాట్లాడుతున్న రంగినేని అభిలాష్‌రావు

పాన్‌గల్, నవంబర్ 16 : ఈనెల 19న ఎన్నికల ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ పట్టణంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎన్నికల మండల ఇన్‌చార్జి రంగినేని అభిలాష్‌రావు, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి పిలుపుచ్చారు. సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మండలకేంద్రంలో వివిధ గ్రామాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో వారు సన్నాహక సమావేశం నిర్వహించారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలను సమీకరించి భారీఎత్తున తరలివచ్చేలా చూడాలని కోరారు. సమావేశంలో జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి.మునిరోద్దిన్, రైతుబంధు మండల సమన్వయకర్త వెంకటయ్య నాయుడు, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌నాయక్, తిరుపతయ్య సాగర్, రాంచందర్‌యాదవ్, దేవేందర్ నాయుడు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

అన్నారంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ మేస్త్రీ రాములు, నాయకులు

పాన్‌గల్, నవంబర్ 16 : మండలంలోని అన్నారం, మాందాపూర్, రేమద్దుల తదితర గ్రామాల్లో గురువారం సర్పంచ్ మేస్త్రీ రాములు, ఎంపీటీసీలు కర్ణాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఇంటించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, నాయకులు దామోదర్‌రెడ్డి, యాదగిరి ఆచారి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.